

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

సోమవారం,2 ఫిబ్రవరి 2026

8 పేజీలు


# ఏలూరులో జాతర ప్రభంజనం

## నేడు మహా ఊరేగింపు







- గంగానమ్మకు మహా కుంభం
- తెల్లవారక ముందు నుంచే భక్తులు రాక
- నగరంలో ట్రాఫిక్ కష్టాలు
- శ్రమించిన పోలీసులు
- బస్టాండ్, రైల్వే స్టేషన్‌లు కిటకిట
- వీధుల్లో టెంట్లు వెలిసాయి

**ఏలూరు,సూర్యప్రతినిధి :** ఏలూరులో పొద్దు పొడవకు ముందు నుంచే ప్రతివీధిలో జన సంచారం.శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు నలు దిక్కుల నుంచి ఏలూరు వైపు బంధువులు వస్తూనే ఉన్నారు. అన్ని ప్రధాన వీధులు వాహనాలు, వచ్చిపోయే బంధు వర్గాలతో కిటకిట లాడాయి. ఈ మధ్యకాలంలో ఎన్నడూ చూడని విధంగా ఏలూరు నగరం గంగానమ్మ జాతరలో కిక్కిరిసిపోయింది. ఇసుకవేస్తే రాలనంతగా జనంతో నిండింది. సుమారు 60 వేల నుంచి 80 వేల వరకు జాతర కు తరలివచ్చినట్టు అంచనా గంగానమ్మ జాతర హోరు నలు దిక్కుల పాకింది. ప్రతిఏడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే గంగానమ్మ జాతరను ఈసారిఅంతటా ఘనంగా నిర్వహించారు. దాదాపు 90రోజులు పైబడే జాతర కొనసాగుతూ వచ్చింది. ఆదివారం చివరి అంకంగా గంగానమ్మ కొలువుతీరిన మేడల వద్ద కుంభం ఏర్పాటు చేశారు. నగరానికి చెందిన భక్తులు తెల్లవారుజాము నుంచి సద్దులతో గంగానమ్మ కొలువైన చోటుకి తరలివచ్చారు. దీనికంటే మించి ఈరోజే గంగానమ్మ ను దర్శనం చేసుకోవాలి అనుకున్న వారంతా ఒక్కసారిగా తరలిరావడంతో ఆప్రాంతంలో అంతా భక్తులే కనిపించారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నంవరకు ఒకవైపు కుంభం పోసేందుకు ఎక్కువ మంది ఆసక్తి కనబరచగా

తరువాయి 2లో..

# నిర్మలమ్మా.. ఇదేంటమ్మ?

- కేంద్ర బడ్జెట్‌లో సాగుకు నిధులేవి ?
- పోలవరం ప్రాజెక్టుకు కేటాయింపు ప్రస్తావన ఏదీ ?
- భద్రాచలం రైల్వే లైనుకు ఇచ్చినదెంత ?
- ఆక్వాను మరిచారా ?



**ఏలూరు,సూర్యప్రతినిధి :** సాగు జాడ లేదు. ఆక్వాకు ఊపిరి పోయి లేదు. పరిశ్రమలకు ప్రోత్సాహం దక్కలేదు. రైలు మార్గాల నిర్మాణాలకు ప్రత్యేకించిఊ సే లేదు.పోలవరం ప్రాజెక్టు దగ్గర నుంచి మధ్యతరహ ప్రాజెక్టులకు కేటాయింపుల ప్రస్తావన అంతకంటే లేదు. ప్రత్యేకించి వడ్డింపులు లేకపోయినా, రాయితీలు ప్రస్తావన ఇసుమంతైన కనిపించలేదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ నెమ్మదిగా కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.

తరువాయి 2లో..

# గ్రూప్ -1లో డీఎస్పీగా తలారి తేజస్విని ఎంపిక

- భీమడోలు నుండి అర్జావారిగూడెంకు మేళతాళాలతో ఘన స్వాగతం





**భీమడోలు,మేజర్‌న్యూస్ :**గ్రూప్-1 పరీక్షల్లో విజయం సాధించి డీఎస్పీగా ఎంపికైన తలారి తేజస్వినికి భీమడోలు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఆమె స్వగ్రామానికి విచ్చేయడంతో భీమడోలు జంక్షన్ కూడలిలో మేళతాళాలు, బాణాసంచాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఓపెన్‌టాప్ కారులో అడుగడుగున నీరాజనాలు పలుకుతూ తేజస్వినిని ఊరేగింపుగా అర్జావారిగూడెంకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కేక్‌కట్ చేయించి, స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తన విజయం పట్ల స్పందించిన తేజస్విని,'నా గెలుపుకు

తరువాయి 2లో..

# ఖబడ్దార్ అంబటి?

## దయాప్రం వాల్ అంటే ఏంటో తెలియదు నీకు !

- రాష్ట్ర పరువును తాకట్టు పెట్టిన జగన్
- జిల్లా టిడిపి అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి ధ్వజం





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు పాటు పడుతోన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి ఖండించారు. సవ్యంగా భాషను నేర్చుకునేంత వరకూ ఇటువంటి వ్యక్తులను ప్రజలు బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

తరువాయి 2లో..

# అర్ధరాత్రి నత్తగుళ్లపాడు సర్పంచ్ 'ముంగర'పై దాడి

- ప్రశ్నించిన వారిపై హత్యా ప్రయత్నాలు
: వైసిపి జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** అర్ధరాత్రి గ్రామ సర్పంచ్ ఇంటిపై నాయకుల అండదండలతో గ్రామస్తులు దాడి చేశారు. కైకలూరు మండలం నత్తగుళ్లపాడు గ్రామ సర్పంచ్ ముంగర రామకృష్ణ రాజు ఇంటిపై కొంతమంది వ్యక్తులు చొరబడి అస్తవ్యస్తం చేసి వారి మీద వారి కుటుంబ సభ్యులపై దాడి చేసి రామకృష్ణను తీవ్రంగా గాయపరిచారు.ప్రస్తుతం తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ రామకృష్ణ రాజుని మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆసుపత్రికి తరలించారు. గతంలో గ్రామంలోని ఇళ్ల స్థలాల నిమిత్తం

తరువాయి 2లో..

# నిర్మలమ్మా..ఇదేంటమ్మ?

**మొదటిపేజి తరువాయి**

హడావుడి లేకుండానే జనం వైపు బడ్జెట్ బాణం విసిరారు.సౌర విద్యుత్ ప్యానల్ ధరల ను తగ్గించారు. సిగరెట్టు ధరలను అమాంతం పెంచారు.గతంలోకేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నాడే రూపాయి రాక,రూపాయి పోక పేరిట స్పష్టత ఉండేది. కానీ తాజా బడ్జెట్లో కేటాయింపుల వివరాలు పై స్పష్టత కనిపించలేదు.రైల్వే లైన్ నిర్మాణం సంబంధించి, ఇరిగేషన్ ప్రాజెక్టుల కు నిధులు కేటాయింపు సంబంధించి బడ్జెట్లో పూర్తిగా అన్వేషిస్తే తప్ప వివరాలు బహిర్గతమయ్యే పరిస్థితి లేదు. చాలా కాలం కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి రైల్వే బడ్జెట్ లో తగినంత ప్రోత్సాహం లభించడం లేదు. ఈసారి కూడా ఈ రైల్వే లైన్ కు ఎంత మొత్తం కేటాయించారు అనేది త్వరలో తెలుస్తుందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. అలాగే కోటిపల్లి రైల్వే లైను సంబంధించి కూడా ఈ బడ్జెట్లో వివరాలను ప్రకటించలేదు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ మార్గాలకు సంబంధించిన కేటాయింపులను త్వరలో ప్రకటిస్తారని భావిస్తున్నారు.అలాగే గృహ నిర్మాణం, ఉపాధి, ఉద్యోగ కల్పన వంటి కీలకంసాలు కీలక అంశాలు ప్రస్తావన పెద్దగా లేదు.

**– పోలవరం ప్రాజెక్టు కేటాయిపులేవీ ? –**

పోలవరం ప్రాజెక్టు 2027 చివరి నాటికి పూర్తి చేసి తీరుతామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.దీనికి అనుగుణంగా కేంద్ర బడ్జెట్ లోనే భారీ కేటాయింపులు ఉంటాయని అందరూ ఆశించారు.కానీ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్టుకు నిర్మాణానికి సంబంధించి ఎటువంటి కేటాయింపులు ఉన్నట్టు ప్రకటించడం లేదు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు పూర్తిగా ఆరా తీస్తూ వస్తున్న కేంద్రం తదనగుణంగానే బడ్జెట్లోనూ నిర్మాణం పూర్తికి,తగిన కేటాయింపులు ఇవ్వటం ఖాయమని అందరూ భావించారు. గత కేంద్ర వార్షిక బడ్జెట్లో పోలవరం పూర్తి చేయడానికి 5500 కోట్లను అప్పట్లో ప్రకటించారు. మరి ఈసారి ఎందుకలా కేటాయింపులు ప్రకటించలేదో అర్థం కావటం లేదని రైతులే విస్తుపోతున్నారు. అలాగే చింతలపూడి ఎత్తి పోతల కు ఈసారైనా నిధులు కేటాయించక పోతారా అని ఎదురు చూసిన వారికీ ఒకింత నిరాశ మిగిలింది. చింతలపూడి ఎత్తిపోతల పనులు గడిచిన ఏడేళ్లు గా ముందుకు సాగడం లేదు.

**– సాగు జాడేది.. రాయితీలేవీ ? –** ఈసారి కేంద్ర బడ్జెట్ లో సాగుకు అనుకూల కేటాయింపు లేదు. కొబ్బరి, కోకో రైతులకు మాత్రం కొంత ఊరట కనిపించింది. ఈ రెండు పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు మాత్రం బడ్జెట్ లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది కొంత కొంత హర్ష దయాకమే. ముఖ్యం గా ఉమ్మడి పశ్చిమ లో రైతులకు కొంత మేలు చేకూరినట్టే భావిస్తున్నారు. ప్రధానం గా నూజివీడు మామిడి రైతులు చాన్నాళ్ళు గా ఎదురు చూస్తున్న పరిశోధన కేంద్రం కూడా ఈ బడ్జెట్ లో కనిపించలేదు. మామిడి ఎగుమతి, అంతర్జాతీయ మార్కెట్ పై కూడా మామిడి రైతుకి ఎలాంటి చేయూత ప్రకటించక పోవటం తో రైతులు అసంతృప్తి కి గురయ్యారు. అలాగే ధాన్యం కు కూడా కొంత మేర మద్దతు ధర పెంచుతారని అనుకొన్న అదీ జరగ లేదు. జాను మనం ఉద్యానవన పంటలకు, యాంత్రికరణకు ఇంతకుముందు కొంత మేర రాయితీ లు ప్రకటించిన, ఈసారి ఆ వైపు చూడలేదు.

**వేతన జీవులకు పాత మాటే ..**ఈసారి బడ్జెట్లోనే వేతన జీవులకు ప్రత్యేకించి పోర్ట కలిగించేవిఏమీలేవు. ఇంతకుముందు ప్రకటించినట్టుగానే వాష్ ఆదాయం 12 లక్షల పరిమితి కొనసాగించాలనే నిర్ణయాన్ని కేంద్ర మంత్రి నిర్మల ప్రస్తావించారు. ఈ బడ్జెట్ నుంచే కొత్త ఆదాయ పరిమితి అమలు లోకి రానుంది. అలాగే స్టాక్ మార్కెట్ పై ప్రభావం చూపేలా, రూపాయి విలువ క్షీణించకుండా బడ్జెట్ లో జాగ్రత్త కనిపించడ లేదనే అసంతృప్తి అనేక మంది లో కనిపించింది.

**– ఆక్వాకు అంతే సంగతులు –**ఆక్వాకు ఊతం ఇచ్చేలా ఇలాంటి విధాన ప్రకటన బడ్జెట్ లో ప్రస్తవన లేకపోవడం పట్ల ఆక్వా ఉత్పత్తిదారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.చాలాకాలం నుంచి ఆక్వా ఎగుమతులపై అమెరికా దగ్గర నుంచి ఇతర దేశాలు ఆంక్షలు అమలు చేస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఆక్వాఎగుమతులు సజావుగా సాగేలా అంతర్జాతీయ విపణిలో మన రొయ్యలకు చోటు దక్కేలా చూడాలని ఉత్పత్తిదారులు చేస్తున్న డిమాండ్ ను కేంద్రం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు.

## గ్రూప్ -1లో డీఎస్పీగా తలారి తేజస్విని ఎంపిక

**మొదటిపేజి తరువాయి**

ప్రేరణ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని,నా విజయం వ్యక్తిగతం కాదని,నాఊరిగెలుపు అంటూ గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తల్లిదండ్రులు మరణం అనంతరం ఎన్నో అటుపోట్లు ఎదుర్కొంటూ చినాన్న తలారి రాము పర్యవేక్షణలో విద్యలో ప్రతిభ చూపి తొలుత వైద్యురాలిగా విధులు నిర్వహిస్తూ కష్టపడి చదివి గ్రూప్స్‌లో డీఎస్పిగా ఎంపికయిన తేజస్విని అభినందించారు. ఆమె తండ్రి దివంగత అడ్వకేట్ తలారి రాఘువులును ఆయన ఉన్నత వ్యక్తిత్వాన్ని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కుమార్తె తేజస్విని ఉన్నత స్థాయికి చేరడం గ్రామానికి గర్వకారణమని అన్నారు.

## అర్ధరాత్రి నత్తగుళ్లపాడు సర్పంచ్ 'ముంగర'పై దాడి

**మొదటిపేజి తరువాయి**

మట్టి పూడిక విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి నాయకుల అండదండలతో మూకుమ్మడి దాడి చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని,ఇటీవల కొల్లేరు సమస్యపై పాలక పక్షాన్ని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో వీడియో పెట్టానని ఈ క్రమంలోనే నాపై హత్యా ప్రయత్నానికి ఒడిగట్టారని సర్పంచ్ తెలిపారు. వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ( డిఎన్ఆర్) మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. కొల్లేరు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రశ్నించిన వారిపై హత్యా ప్రయత్నాలు, దాడులు చేస్తూ కొల్లేరు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

కొల్లేరు సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి కొల్లేరు బిడ్డలకు ఉంటుందని, ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయటం సరికాదని అన్నారు. కొల్లేరు పెద్ద అనే ముసుగులో ఉన్న ఓ వ్యక్తి గ్రామాలను తన గుప్పెట్లో పెట్టుకుని నేనే రాజు, నేనే మంత్రి అనే చందంగా వ్యవహరిస్తూ స్థానిక నాయకుల అండదండలు చూసుకుని ఈ దాడి చేయించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కొల్లేరు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం కొత్త చట్టాలను అమలు చేస్తుందని, ఈ దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ స్పందించి తగు చర్యలు తీసుకుని, బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు.జయ మంగళ కాసులు, సమయం రామాంజనేయులు, గాలిబ్ బాబు, సింగంశెట్టి రాము,బోను ప్రకాష్,సుంకర శివ పరామర్శించారు.

## కేంద్ర బడ్జెట్లో టెక్నాలజీకి పెద్దపీట

### : టిడిపి నేత దాసరి శేషు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026 – 2027 బడ్జెట్ మొత్తం రూ.53,47,315 కోట్లు ఉండగా దానిలో ప్రాధాన్యత టెక్నాలజీకి,వైద్య రంగాలకు కేటాయించడం శుభ పరిణామం అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు.ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై ఆయన స్పందించారు. ఏపీకి ప్రత్యేకంగా అరుదైన భూ ఖనిజాలు వెలికితీత కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం అరుదైన అంశం అన్నారు. అలానే ఎప్పుడో దేవెగౌడ ప్రధానమంత్రిగా ఉండగా ఇచ్చిన ఐటి టాక్స్ హాలిడే వల్ల ఐటి అభివృద్ధి చెందినట్లు, ఇప్పుడు 2047 వరకు డేటా సెంటర్లలో టాక్స్ హాలిడే ప్రకటించడం వల్ల దేశంలో డేటాసెంటర్ల ఏర్పాటుకు స్పీడు అందుకుంటుందన్నారు. ముఖ్యంగా ఇది ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే ఏర్పాటు చేస్తున్న గూగుల్ డేటా సెంటర్ వంటి వారికి ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.భవిష్యత్తులో మరిన్ని డేటా సెంటర్లు ఆంధ్రప్రదేశ్ కు రావడానికి తోడ్పడుతుందన్నారు. పోలవరం కోసం రూ.3,320 కోట్లు నిధులు కేటాయించడం సంతోషం అన్నారు. రైతులకు మేలు జరిగేలా కొబ్బరి, కోకో,జీడిపప్పు, గంధం పంటల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి నందులకు దాసరి శేషు హర్షం ప్రకటించారు.అయితే రోడ్లు, మెట్ట ప్రాంతం ఎదురుచూస్తున్న కొవ్వూరు – భద్రాచలం రైల్వే లైన్ కు నిధులు లేకపోవడం కొంత బాధాకరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఏలూరులో జాతర ప్రభంజనం

**మొదటిపేజి తరువాయి**

మరోవైపు వేలాదిమంది ఆది మహాలక్ష్మి గంగానమ్మ,వినుకొండ అంకమ్మ, పోతురాజు బాబును దర్శించుకున్నారు. పడమర వీధి వచ్చిపోయే భక్తులతోనే సందడి నెలకొంది. మహిళలు తమస్వగ్రహాల నుంచివండి వార్చిన గారెలు, బూరెలు పరమాన్నమును అమ్మవార్లకు కుంభంగా సమర్పించారు. ఎం.ఆర్.డి బలరాం దంపతులు,డిప్యూటీ మేయర్ వెంకటరత్నం కుటుంబం గంగానమ్మను దర్శించుకున్నరు. అలాగే మరోవైపు తంగేళ్ల మూడిలో కూడా గంగానమ్మ జాతర సందర్భంగా నల్ల మారెమ్మను తీర్చిదిద్దరు. దీంతో వందలాదిమందిభక్తులునల్ల మారమ్మను దర్శించు కుని పూజలు నిర్వహించారు.తంగేళ్ల మూడిసెంటర్లలో ఈహడావుడి ఎక్కువగా కనిపించింది.ఈనెల 9,10తేదీలలో తంగేళ్ల మోడీ జాతర కూడా ముగియనుంది.

**ఎటు చూసినా జాతరే జాతర –** పిల్లలు జరుగుతున్న గంగాన మ్మ జాతర దాదాపు ముగింపు దశకు చేరుకుంది మీకు నేపథ్యంలో ఆదివారం తమ బంధుమిత్రులను ఏలూరు వాసులు జాతరకు ఆహ్వానించారు. ఏ ఇంటి ముందు చూసిన వేసిన టెంట్లు, కుర్చీలు బంధువులే కనిపించారు. పెద్ద కుటుంబాల్లోఅయితే వచ్చిన బంధువులతో కేరింతలతో నిండింది. పరస్పరం ఆనందం గడిపారు. ఆడ బిడ్డలకు నూతన వస్త్రాలు పెట్టారు. విందు భోజనాలు, నాన్–వెజ్ వంటకాల గుభాలింపులే గుబాలింపు లే అన్నిచోట్లా.విశాఖపట్నం,హైదరాబాద్,విజయవాడ,గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పెద్దఎత్తున బంధువులు తరలి వచ్చారు.

**– ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ –**పడమర వీధి గంగానమ్మ జాతర నేపథ్యంలో ఆదివారం ఏలూరు నగరంలో ప్రధాన వీధులల్లో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. శనివారం రాత్రి నుంచి మినీ బైపాస్ మీదుగా పెద్ద ఎత్తున వాహనాలు రావడంతో ఆ మార్గం లో ట్రాఫిక్ ను సరి చేయటానికి ఇబ్బంది పడాల్సి వచ్చింది ఆదివారం నాడు కూడా జ్యూట్ మిల్లు సెంటర్, గడియారం స్తంభం,బిర్లా మందిర్, పడమర వీధిలో ట్రాఫిక్ పలు మార్లు నిలిచి పోయింది. పోలీసులు పదే పదే కలగజేసుకొని ట్రాఫిక్ ని నియంత్రించ గలిగారు. అలాగే ఏలూరు నగరంలోకి ప్రవేశించే ప్రధాన మార్గాలు అన్నిట్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.వచ్చి పోయే బంధువులతో ఆర్టీసీ కొత్త బస్టాండు,పాత బస్టాండు,రైల్వే స్టేషన్ కిక్కిరి సాయి. ఒత్తిడి పెరగడంతో అధికారులు ఎప్పటికప్పుడు కలగ చేసుకోవాల్సి వచ్చింది.

**– నేడు మహా ఊరేగింపు –**పడమర వీధి గంగానమ్మ ను నేడు మహా ఊరేగింపు మధ్య సాగనంపబోతున్నారు.కొర్ల బండి సిద్ధం చేశారు. సోమవారం ఉదయం పడమర వీధి నుంచి ఆరంభమై నగరంలోని ప్రధానా వీధుల మీదుగా ఆశ్రమం మార్గం వైపు అర్ధరాత్రి వరకు కొనసాగి కొనసాగనంది. ఈ నేపథ్యంలో ఊరేగింపులో ఎలాంటి అలజడి లేకుండా అంతా సాఫీగా సాగేలా ఎస్పీ కిషోర్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఖబడ్దార్ అంబటి?

**మొదటిపేజి తరువాయి**

వద్ద టిడిపినాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అంబటి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. పెద్ద ఎత్తున నినాదాలతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఉపయోగించాల్సిన పదజాలం ఇదేనా?అంటూ నిలదీశారు. జలవనరుల శాఖామంత్రిగా పనిచేసిన అంబటికి డయాఫ్రం వాల్ అంటే ఏంటో తెలియదంటూ ఏపి పరువును దిగజార్చారని ధ్వజమెత్తారు.అటువంటి వైసిపి నేతలందర్నీ గద్దెదించిన ప్రజలు,వారికి తగిన గుణపాఠం చెప్పారని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, కానీ ఈ స్థాయిలో దిగజారుడు పదజాలాన్ని ఉపయోగించే విష సంస్కృతికి ఏపిలో బీజం వేసింది మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డేనంటూ ఘాటుగా విమర్శించారు. అప్పటి వైసిపి ప్రజాప్రతినిధులు ఏపి పరువు దిగజార్చితే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏకంగా రాష్ట్రం పరువును తాకట్టు పెట్టేశారంటూ ఆరోపించారు. అయినప్పటికీ మార్పు చెందకుండా ఇదేవిధంగా వ్యవహరిస్తే ప్రజలతో పాటూ టిడిపి కార్యకర్తలు కూడా చూస్తూ ఊరుకోరని మండిపడిన ఆయన భవిష్యత్తులో అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందంటూ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్, పార్టీ జిల్లా మీడియా కో–ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు,టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు,పలువురు క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నత్తగుల్లపాడు సర్పంచ్‌పై దాడిని ఖండించిన సిపిఎం



ఏలూరు,మేజర్‌న్యూస్ : కొల్లేరు గ్రామాల్లో ఒకటిగా ఉన్న నత్తగుల్లపాడు గ్రామ సర్పంచి ముంగర రామకృష్ణ రాజు పై జరిగిన దాడిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆదివారం ప్రకటనలో తెలిపారు.కొల్లేరు సమస్యపై ప్రశ్నిస్తే దాడులు చేయడం గర్హనీయమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి వారికి ప్రశ్నించే అధికారం ఉందని, ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి తప్ప దాడులకు పాల్పడడం సరికాదని తెలిపారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారు మాత్రమే ఈ విధంగా దాడులకు పాల్పడతారని ఆయన విమర్శించారు. ఇలాంటి తప్పుడు పద్ధతుల్లో దాడులకు పాల్పడితే ప్రశ్నించే వారి నోరు మూయలేరని,దాడులకు పాల్పడిన వారిపైనే ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందనే సత్యాన్ని తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. అధికార తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో కొల్లేరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి నిలబెట్టుకోవాలని, కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని ఆయన కోరారు.

**– ఐటిడిఏ నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి**

-ఏజెన్సీ ప్రాంత ఐటీడీఏ లో అవినీతి జరుగుతోందని గతంలోనే సిపిఎం పార్టీ ఆరోపించిందని, అది నిజమే అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా స్పష్టమవుతుందని ఆయన అన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన నిధులను ఐటిడిఏ అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంలో ఏజెన్సీలో గత తొమ్మిది నెలల కాలంలో దాదాపుగా 241 మంది మహిళలకు అబార్షన్ కావడం,319 మంది పుట్టిన పిల్లలు నమోదు కాకపోవడం, ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు సరిగ్గా అందకపోవడం అనే అంశాలు ఆందోళనను కలిగిస్తున్నాయని ఆయన అన్నారు.

# ఉపాధి హామీ చట్టం పై 'వికసిత్' దాడికి బికేఎంయు నిరసన




ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై 'వికసిత్' దాడిని నిరసిస్తూ ఆదివారం నాడు ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ప్రచార, ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ బి కేయంయు,సిపిఐ,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు రాష్ట్ర పిలుపులో భాగంగా ఆదివారం బి కే ఎంయు నాయకులు, కార్యకర్తలు చాటపర్రు గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు రూరల్ మండల కార్యదర్శి పొట్లేలు పెంటయ్య మాట్లాడుతూ 2005లో కమ్యూనిస్టుల సహకారంతో యూపీఏ వన్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ,ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ నాయకులు కార్యకర్తలు బుగ్గల ప్రభాకర్,బి ఏసు రత్నం,బి.రాజు,కోరాడ నాగేశ్వరరావు,బి రాము,కొమర పూరి నాగరాజు,బి నర్సమ్మ, కడిపూడి ధూతమ్మ, వేగిరెడ్డి ధన తదితరులు పాల్గొన్నారు.

# అష్ట కష్టాల్లో ఉన్న ఆక్వా రైతులపై మరోసారీ పెంచిన ఫీడ్ రేట్లు



పాలకొల్లు, మేజర్ న్యూస్: అష్ట కష్టాల్లో ఉన్న ఆక్వా రైతులపై మరోసారీ ఫీడ్ రేట్లు పెంచడం తగదని ఆక్వా రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చందపర్రు లోని జై భారత్ క్షీర రామలింగేశ్వర ఆక్వా రైతు సంఘం అత్యవసర సమావేశంల జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఫీడ్ కంపెనీలపై ప్రభుత్వ నియంత్రణ కరువైందని వారి ఇష్టానుసారంగా రేట్లు పెంచి రైతులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కల్పించుకొని ఫీడ్ కంపెనీలను నియంత్రణ చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు నష్టం జరిగే విధంగా ఫీడ్ కంపెనీలు వ్యవహరిస్తే త్వరలోనే తగిన పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు, నర్సాపురం, ఆచంట నియోజకవర్గాలకు చెందిన ఆక్వా రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ఛైర్మన్‌గా 3వ సారి ఎన్నికైన రమేష్



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక రెవిన్యూ భవనం నందు ఏపీ జేఏసీ అమరావతి, జిల్లా ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఏపీ జేఏసీ అమరావతి,జిల్లా ఛైర్మన్‌గా కె.రమేష్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్, ఏ.పి. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారు ఏకగ్రీవంగా 3వ సారి ఎన్నిక అయ్యారు. బి.రాంబాబు,ఏ.పి.పి.డి.టి. ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రెటరీగా, సిహెచ్ ఆర్.ఆర్.కె.వర్మ, అస్సిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఏ.పి.రూరల్ వాటర్ సప్లై ఇంజనీర్స్ అసోసియేట్ ఛైర్మన్ గా, కె.మహాలక్ష్మి, పెన్షనర్, పెన్షనర్స్ అసోసియేషన్ ట్రెజరీగా, తోట శ్రీనివాస్, డ్రైవరు, ఏ.పి గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ కో-ఛైర్మన్ గా,ఆర్.నాగేశ్వర రావు,పోలీస్ డిపార్ట్మెంట్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కో-ఛైర్మన్‌గా,బి.సత్యనారాయణ,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారు కో-ఛైర్మన్ గా,ఆర్.ఎస్.ఎన్.శ్రీకాంత్,అస్సిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయితీరాజ్ వారు కో-ఛైర్మన్‌గా,మధు, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ సెక్రెటరీగా, పి.భాస్కర్, సీనియర్ ఇన్స్పెక్టర్, కొ-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ సెక్రెటరీగా, కూచిపూడి రాజ్ కమల్,జిఎస్‌డబ్ల్యూఎస్ అసోసియేషన్ వారు సెక్రెటరీగా,వి.బాలాజి, టీచర్,టీచర్స్ అసోసియేషన్ సెక్రెటరీ గా ఎన్నిక కాబడినారని ఎలెక్షన్ అధికారి అయిన ఎం.నారాయణ అండ్ అసిస్టెంట్ ఎలెక్షన్ అధికారి అయిన ఏ.ప్రమోద్ కుమార్ తెలియజేశారు.

# మానవత చే నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ తరపున అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనివాసపురంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,ఉపాధ్యక్షులు గంధంగోపాలకృష్ణ,జిల్లా కో ఆర్డినేటర్ త్రిపుర సుందరి,ఎలికే తాతారావు,తన్నీరు రామకృష్ణ,ఆత్మీయ సహకార కమిటీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణ,సభ్యులు కర్పూరం వెంకన్న బాబు,అయ్యన్న,కార్యదర్శి టి.మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన బిజెపి నేత లక్ష్మణ చార్యులు



కుక్కునూర్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను బిజెపి నాయకులు జిల్లా ధార్మిక సెల్ శాఖ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ఒకటవ తారీఖున పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఫిబ్రవరి ఒకటో తారీకు ఆదివారం రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి మేరకు జనవరి 31 నె ఫిబ్రవరి పెన్షన్ పంపిణీ చేస్తున్నామని అందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈవిషయంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని వారు అన్నారు.

# రైతుకు గిట్టుబాటు ధరలపై స్పష్టత ఏది ?

**– కేంద్ర బడ్జెట్‌పై ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ విమర్శ**



ఏలూరు,మేజర్ న్యూస్ : పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో రైతులకు మాటలు చెప్పి నిధుల కేటాయింపులో మొండి చేయి చూపారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. రైతు పంటలకు గిట్టుబాటు ధరలపై కేంద్ర బడ్జెట్ లో ధరల స్థిరీకరణ కు నిధులు కేటాయింపు పై స్పష్టత లేదన్నారు. కోకో,కొబ్బరి, జీడిమామిడి తదితర పంటలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారే గాని వాటి మార్కెటింగ్ కోసం రైతుకు లాభసాటి ధర కోసం ఎటువంటి ప్రతిపాదనలు చేయలేదన్నారు. రైతు పండించిన పంట అమ్ముకోవడంలో నష్టపోతున్నాడని గిట్టుబాటు ధరల కోసం కేంద్ర బడ్జెట్లో ఎటువంటి చట్టబద్ధత కల్పించలేదన్నారు. ఎరువుల సబ్సిడీ పెంపు, పంటల ప్రోత్సాహాలపై నిధులు కేటాయింపు నామ మాత్రమే విమర్శించారు. వ్యవసాయ కార్పొరేటీకరణకు మరింత వేగవంతం చేసేదిగా కేంద్ర బడ్జెట్ ఉన్నది తప్ప ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతన్నలను ఆదుకునే దిశగా కేంద్ర బడ్జెట్ లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కనీసంగా 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రతిపాదనలు కేంద్ర బడ్జెట్లో లేకపోవడం అన్యాయమన్నారు.

# సిపిఎం నేత శతాధిక వృద్ధురాలు చింతపల్లి నాగమ్మ మృతి



పెనుమంట్ర, మేజర్‌న్యూస్ : పెనుమంట్ర శివారు బ్రాహ్మణ చెరువు గ్రామానికి చెందిన అమరజీవి చింతపల్లి శ్రీరాములు భార్య చింతపల్లి నాగమ్మ (105) ఆదివారం ఇక్కడ మృతి చెందారు.కాగా శ్రీరాములు,నాగమ్మ దంపతులకు ఆరుగురు కుమారులు,ముగ్గురు కుమార్తెలు సంతానం. అప్పట్లో చింతపల్లి శ్రీరాములు ప్రముఖులు ఎస్ఆర్ దాట్ల సహచర్యంతో కల్లు గీత కార్మిక సంఘం క్రియాశీలక కార్యకర్తగా పని చేశారు.భార్యాభర్తలిద్దరు కూడా సిపిఎం పార్టీ అంటే అమితమైన విశ్వాసం పనిచేశారు.

శ్రీరాములు,నాగమ్మల కుమారుడు అప్పారావు,చాలా కాలం సీపీఎం శాఖ కార్యదర్శి గాపనిచేశారు. కోడలు అయిన మనవరాలు లక్ష్మీ కుమారి పార్టీ మండల కమిటీసభ్యురాలిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. మొత్తం కుటుంబం అంతా సీపీఎం పార్టీ కార్యక్రమాల్లో అభిమానులుగా, సేవలు అందించారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి బలరాం, జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్,కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి,రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్,కామన మునుస్వామి, మండల కార్యదర్శి కోడె ప్రసాద్,మండల కమిటీ సభ్యులు కె.సుబ్బరాజు,నేతల చిత్రరంజన్, కేతా పద్మజ,మంగళం సూర్య నారాయణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# 'దేశం' యువనేత నరేంద్ర చే అంతర్వేది యాత్రికులకు పులిహోర పంపిణీ







**– అతిథిగా పాల్గొన్న విప్ నాయకర్**

**నరసాపురం,మేజర్‌న్యూస్:** అంతర్వేది లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో భవిష్యత్తులో పేదలు,ప్రత్యేక అవసరతలుఉన్నవారికి సేవా కార్యక్రమాలను విశ్రుతం చేస్తామని తెలుగుదేశం పార్టీ యువనాయకుడు చాగంటి నరేంద్ర అన్నారు. అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల సందర్భంగా పౌర్ణమి స్నానాలకు వెళ్లి వచ్చే యాత్రికులకు పులిహోర పంపిణీ చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ఇతర జిల్లాల నుండి కూడా లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలకు హాజరవుతారని అటువంటి భక్తులకు పులిహోర పంపిణీ చేసే అదృష్టం తనకు కలగటం ఎంతో సంతోషం అన్నారు.ఏలూరు, కృష్ణా జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు నర్సాపురం మీదుగా ప్రయాణం చేస్తారని అటువంటి భక్తులు ఆకలితోఉండకూడదని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు.భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలకు నరేంద్ర కేంద్ర బిందువుగా ఉంటారని అన్నారు.నారాచంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి పాలనలోపారదర్శకత,వ్యవస్థల పునరుద్ధరణ, ఆలయాల పవిత్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల నమ్మకాన్ని తిరిగి నిలబెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారని ప్రశంసించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసేందుకు యువత ముందుకు రావాలని అప్పుడే సమాజం అభివృద్ధి అవుతుందన్నారు. యువత ఈ విధమైన సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. చాగంటి మల్లికార్జునరావు, సింగంశెట్టి తాతాజీ, షేక్ వల్లి,చాగంటి కిషోర్,పట్నాల అశోక్,తోట రోహిత్,సంకు గంతేజ్, జుతుక డేవిడ్, శ్రీశైలం వేణు,జొన్నల సతీష్,కోటిపల్లి మణికంఠ, ఉంగరాల నరేష్, జక్కంపూడి బాలు, మచ్చ శ్రీను,రాగోలు మధు,రాము,అడబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబటిని ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా ప్రకటించాలి



**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్,** అంబటి రాంబాబును ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నామని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు తెలిపారు. కలిదిండి మండలం పెదలంక పంచాయతీ పెదపుట్లపూడి గ్రామంలో కూటమి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనదని ఒక బాధ్యత యతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి భూతు పురాణం అందుకోవటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనే వ్యక్తి ఒక పార్టీకి మాత్రమే కాకుండా రాష్ట్రం మొత్తానికి ప్రతినిధి అని అటువంటి గౌరవమైన పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా బూతులు మాట్లాడడం రాజ్యాంగ వ్యవస్థలను అగౌరపరచడమే నని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కస్టర్ ఇంచార్జ్ అక్కల వెంకటాచలం. దున్నా బోగేశ్వరావు. దుగ్గిరాల చంద్రశేఖర్, ఒడుగు గోపాలం నడకుదిటి గణపతి. కొల్లాటి సత్యనారాయణ. వాతాడి రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారం
# పక్కదోవ పట్టించడానికే అంబటి వ్యాఖ్యలు



**– జగన్ మెప్పు కోసం నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించబోం**

**– ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కారుమూరికి అదే పరిస్థితి అని హెచ్చరించిన ఎమ్మెల్యే**

**తణుకు,మేజర్‌న్యూస్ :** నలభై ఏళ్లకు పైగా రాజకీయాల్లో ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జుగుప్సాకరమైన వ్యాఖ్యలతో మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన మాటల దాడి చూసిన రాష్ట్ర ప్రజలు నివ్వెర పోయారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదోవ పట్టించడానికి జగన్ రెడ్డి డైరెక్షన్లో అంబటి రాంబాబు మాట్లాడారని చెప్పారు ఆదివారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. ప్రపంచంలోనే విలువలు కలిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. అలాంటి నాయకుడిపై అంబటి రాంబాబు ఉచ్చ నీచాలు మరిచి చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులను తిట్టే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ఇతర కూటమి నాయకులపై ఇదే రీతిగా ప్రేలాపనలు చేస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.తమ నాయకుడిపై మాటల దాడి చేస్తే కాపాడుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రతిస్పందన ఎలా ఉంటుందో అంబటి రాంబాబు వ్యవహారంలో చేసి చూపించారని పేర్కొన్నారు. అంబటి రాంబాబు బాటలోనే మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సైతం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సహనాన్ని పరీక్షిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా కారుమూరి తన భాష మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో అంబటికి ఎదురవుతున్న పరిస్థితి తప్పదని హెచ్చరించారు. నోటికి వచ్చినట్లు అడ్డు అదుపు లేకుండా మాట్లాడితే ఎవరు సహించరని అన్నారు. తణుకు నియోజవర్గ ప్రజలు ఇప్పటికే కారుమురికి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని ఉప్పేరు గ్రామానికి చెందిన కోనూరు సంధ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులు ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఉప్పేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆ గ్రామ జనసేన సీనియర్ నాయకులు తాండ్ర రవి ప్రసాద్, చల్ల కోటి కలిసి బాధిత కుటుంబానికి రూ.77 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి చంద్రబాబు కి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,స్థానిక నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామపంచాయతీ కన్వీనర్ కిలారి ఏసుబాబు, హోలుబోయిన రమేష్, మేడి బాబు పాల్గొన్నారు.

# పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి : సిపిఎం




**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** మహాత్ముడిని నాడు రామ్ గాడ్సే హత్య చేస్తే నేడు మహాత్ముని పేరే లేకుండా చట్టాన్ని మార్చిన ఘనుడు మోడీ. అని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్ వి గోపాలన్ అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పెన్నాడ గ్రామంలో ఉపాధి కూలీలతో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ పేదలకు ఉపాధి గ్యారెంటీ లేకుండా చేసేవి బి జి రామ్ జీఎ చట్టం రద్దు చేయాలని,పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి గ్యారెంటీ చూపిస్తూ పట్టెడన్నం పెడుతున్న చట్టాన్ని మార్పు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.మరోపక్క పని దినాలు 125 రోజులు పెంచామని చెప్పి.మరోపక్క వ్యవసాయ సీజన్‌లో 60 రోజులు నిషేధం విధించిన విషయంచెప్పకపోవడం కూలీలను మోసగించడమే అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 90 కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు భరించేదని కానీ నేడు కొత్త చట్టంలో కేంద్ర ప్రభుత్వం రూ. 60 కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 40 కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపి కూలీలకు పనులు లేకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషాపు ఆశ్రయ,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు... అంతు చూస్తాం : టిడిపి నేత కొండ్రెడ్డి కిషోర్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఖండించారు.ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడే ఇటువంటి వ్యక్తులను ప్రజలు బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపి సిఎం చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలతో రాష్ట్రంలోతీవ్రస్థాయిలో అలజడులు రేగాయి.అన్ని ప్రాంతాల్లోనూ అంబటిపై తెలుగు తమ్ముళ్ళు గరంగరంగా ఉన్నారు. పెద్ద ఎత్తున ఆందోళనలతో తమ నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. రాష్ట్రం మొత్తం టిడిపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఇలా దిగజారుడు మాటలు మాట్లాడితే గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు బుద్ధిచెప్పారని అన్నారు. ఎవరయినా ముఖ్యమంత్రిని గాని,ఉప ముఖ్యమంత్రిని గాని, లోకేష్ గాని ఒళ్ళు మరచి మాట్లాడితే మీ అంతు చూస్తామని కిషోర్ హెచ్చరించారు.

# జనసేన కార్యకర్త గుండెపోటుతో మృతి



- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని తాటాకులగూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త అమృతపల్లి జగ్గారావు గుండెపోటుతో అకాలంగా మృతి చెందడం పట్ల పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జనసేన వార్డు మెంబర్ అమృతపల్లి రవి సోదరుడు అమృతపల్లి జగ్గారావు (52)అకాలంగా మృతి చెందాడు.ఈ విషాద వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే బాలరాజు హుటాహుటిన కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఈ దుఃఖ సమయంలో పార్టీ తరపున వ్యక్తిగతంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అమృతపల్లి జగ్గారావు అకాల మరణం కుటుంబానికి, జనసేన పార్టీకి తీరని లోటని పేర్కొన్న ఆయన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ సంకవల్లి సాయి, బీజేపీ మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు, తాటియకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, గ్రామ జనసేన ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కోల మధు,చిర్రి శ్రీనివాస్,తోట బాలు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం - లక్కవరం పిఎస్‌లో ఫిర్యాదు





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మాజీ మంత్రి,వైసిపి నేత అంబటి రాంబాబు దిష్టిబొమ్మతో శవ యాత్ర నిర్వహించి, అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మండలంలోని దేవులపల్లి లో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు కుక్కల మాధవరావు ఆధ్వర్యంలో దేవులపల్లి ప్రధాన రహదారిపై టిడిపి శ్రేణులు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు ఫోటోలను చెప్పులతో కొడుతూ అతనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జిల్లా ఉపాధ్యక్షులు రావూరి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బర రాజ్ పాల్ కుమార్,టిడిపి నాయకులు దాకారపు కృష్ణ,గోలి అనిల్ మాట్లాడుతూ 45 ఏళ్ళ రాజకీయ అనుభవం కలిగి ఉన్న చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు అభ్యంతరకరం, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.వైసీపీ నాయకులు తమ నోటిని అదుపులో పెట్టుకోకపోతే, ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం లక్కవరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,లక్కవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బూసా సత్యనారాయణ స్వామి,దేవులపల్లి టిడిపి అధ్యక్షులు రవి,మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధ్యత మరిచి ప్రవర్తిస్తే తగిన బుద్ధి చెబుతాం



- శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరిక

**జీలుగుమిల్లి మేజర్ న్యూస్:** బాధ్యత మరిచి ప్రవర్తిస్తే కూటమి నాయకులు ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతామని శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘాటుగా హెచ్చరించారు.మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే బాలరాజు జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ఉద్దేశంతోనే వైసీపీ నాయకులు బాధ్యతరాహిత్య వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, రాజకీయహద్దులు దాటిన వ్యాఖ్యలను కూటమి శ్రేణులు ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ సంకవల్లి సాయి, బీజేపీ మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు, తాటియకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, గ్రామ జనసేన ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, గూడెల్లి లక్ష్మీనారాయణ,కోల మధు, చిర్రి శ్రీనివాస్, తోట బాలు, నారగాని నరేంద్ర, చామన శేఖర్, బొల్లగాని అఖిల్,కక్కిరాల రాము,పసుపులేటి ప్రసాద్,ఉండవల్లి కిరణ్,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో విప్ నాయకర్



**ఉండి / నరసాపురం ,మేజర్ న్యూస్:** మండలంలోని కోట్ల ఫంక్షన్ హాల్‌లో పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన జుత్తుగ నాగ రాజు ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,జుత్తుగ నాగరాజు కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రంథాలయ సంస్థ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జాతరలో కుంభం సమర్పించి మొక్కు తీర్చుకున్న మేయర్ నూర్జహాన్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పడమర వీధి జాతర ముగింపు సందర్భంగా నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవార్ల మేడలు వద్దకువెళ్లి కుంభం సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ మరలా ఏడు సంవత్సరాల వరకు గుర్తుండే విధంగా 100 రోజులకు పైగా కార్యక్రమాలు అత్యంత వైభవంగా భక్తి పరవశించే విధంగా నిర్వహించారని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కుంభం పోసే కార్యక్రమానికి అద్భుతంగా ఏర్పాట్లు చేశారని కమిటీని మేయర్ నూర్జహాన్ పెదబాబు కొనియాడారు.ఏలూరు పట్టణమంతా వివిధ ప్రాంతాలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో నిండిపోయింది అన్నారు. జిల్లా ఎస్పీ స్వయ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా జరుగుతుందని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కుంభం పోసే కార్యక్రమానికి ఏ విధంగా భక్తులు సహకరించారో రేపు జరిగే కొర్ల బండి ఊరేగింపు కార్యక్రమానికి భక్తులు పూర్తిగా సహకరించి పడమర వీధి అమ్మవార్ల జాతర విజయవంతం చేయాలని భక్తులను మేయర్ నూర్జహాన్ పెదబాబు కోరారు.

## ఎమ్మార్పీఎస్ నేతను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**చింతలపూడి, మేజర్ న్యూస్ :** ఒక మహిళకు జరిగిన అన్యాయం పై కర్నూలులో న్యాయ పోరాటం చేస్తున్న రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సోదరుడు టీ.ఎం.రమేష్‌ని,ట్రాక్టర్ తో ఢీ కొట్టి, రాడ్లతో దాడి చేసి దారుణంగా చంపడం కిరాతకమైన చర్య అని, దుండగులను కఠినంగా శిక్షించాలని తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి,జాతీయ సీనియర్ మాదిగ నేత డాక్టర్ పొలిమేర హరికృష్ణ డిమాండ్ చేశారు. చింతలపూడి నియోజకవర్గంలో మాదిగ నాయకులతో జరిగిన సమావేశంలో హరికృష్ణ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక న్యాయస్థాలు ఉన్నప్పటికీ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక చోట్ల దళితులపై,దళిత మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దేశంలో ఏరాజకీయ పార్టీ ప్రభుత్వాలు పాలనలో ఉన్నప్పటికీ,దళితులపై జరిగే హత్యలు అత్యాచారాలనుఅరికట్టలేకపోతున్నారని ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వం పాలనలో ఉన్న దళితుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని అన్నారు.ఈ దుర్ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు.

# అంబటి వ్యాఖ్యలు దురదృష్టకరం



– చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : కొత్తపల్లి, పొత్తూరి

**నరసాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల మధ్య విద్వేశాలు సృష్టించేందుకై వైసీపీ నాయకులు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మాట్లాడుతూఅంబటి రాంబాబు పగటి వేషాలు మానేయాలని ప్రజలు గమనిస్తున్నారని 11 సీట్లు ఇచ్చిన మీకు ఇంకా జ్ఞానోదయం అవ్వలేదని అన్నారు. మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన మాతృమూర్తి పై అసభ్య పదజాలంతో ధూషించటం వెనుక సమాజంలో విద్వేసాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు.అంబటి భార్య,కుమార్తె కూడా ఈ వ్యాఖ్యలను సమర్ధిస్తారా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భూపతి నరేష్ బాబు,పిఎసిసి చైర్మన్ అధికారి అనంతరామారావు, గుగ్గిలకు మురళి, వాతాడి ఉమామహేశ్వరరావు, కాగితం వెంకటేశ్వరరావు, శంకు భాస్కర్ నాయుడు, కొలచల శ్రీ పద్మ,గుడాల సునీత,బుర్ర చిన్నయమ్మ, బాలం ప్రతాప్,మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# జాతర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శివ కిషోర్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరం లోని పడమర వీధిలో జరుగుతున్న గంగానమ్మ జాతరను పురస్కరించుకుని భక్తుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,బందోబస్తు ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.జాతర సందర్భంగా భక్తులు భారీగా తరలివస్తున్న పడమర వీధి, వంగాయి గూడెం సెంటర్,పెదపాడు బ్రిడ్జి సెంటర్,ఓవర్ బ్రిడ్జి వంటి కీలక ప్రాంతాలను ఎస్పీ స్వయంగా సందర్శించారు.ఆలయ పరిసరాల్లో ఎటువంటి తోపు లాటలు జరగకుండా, భక్తులు క్రమపద్ధతిలో దర్శనం చేసుకునేలా క్యూ లైన్ల ను పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.జాతర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలను ఎస్పీ తనిఖీ చేశారు.వాహనాల రాకపోకల ను ఎప్పటి కప్పుడుక్రమ బద్ధీకరించాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. సోమవారం నిర్వహించ నున్న 'కొర్ల బండి' ఊరేగింపు మార్గాలను ఎస్పీ ముందుగానే పరిశీలించి, ఊరేగింపు సాఫీగా సాగేందుకు అవసరమైన భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశంచేశారు.ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి, సి.సి కెమెరాల ద్వారా జన సంచారాన్ని నిశితంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందికి ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.జాతరకు వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటించి,శాంతియుత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, ఏదైనా అత్యవసరపరిస్థితిలో డయల్ 112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో ఎస్పీతో పాటు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ,ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్సత్యనారాయణ,ఎస్సైసుధాకర్,ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం భగవాన్ - 77వ సారి రక్తదానం

– అభినందించిన టిడిపి నేతలు షరీఫ్,రామరాజు,



**మొగల్తూరు,మేజర్న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానం. యువత రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. అనేక ప్రమాదాలలో సకాలంలో రక్తం దొరకక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారు. ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పుల వల్ల చాలామందిలో రక్తహీనత ఏర్పడుతుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో ఎంతోమంది బాధపడుతున్నారు. వీరి బాధలన్నింటినీ గమనించిన పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, సంఘ సేవకుడు బొడ్డు కృష్ణ భగవాన్ సుమారు 10 ఏళ్లుగా రక్తదానం చేస్తున్నారు. రక్తం లేకపోవడం వల్ల ఎవరూ మరణించకూడదు అనే ఆలోచనతో దానం చేయాలని సంకల్పించుకున్నారు.77 సార్లు రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందు కుంటున్నారు భగవాన్. ఒకపక్క సేవా కార్యక్రమాలు,మరోపక్క జర్నలిజం లో కొనసాగుతూ అవకాశం ఉన్నప్పుడల్లా రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.మండలం ముత్యాలపల్లి గ్రామంలోని జెడ్పీ స్కూల్లో ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్ఎన్ రాజు బ్లడ్ బ్యాంకు సహకారంతో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కృష్ణ భగవాన్ 77వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు యంఏ షరీఫ్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, అగ్నికులక్షత్రియ రాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, గుబ్బల నాగరాజు, వాతాడి ఉమా, ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ రాంబాబు, ఏఎస్ఎన్ రాజు బ్లడ్ బ్యాంకు సూపరింటెండెంట్ పవన్ లు భగవాన్ ను అభినందించి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## కుమారుడి ఆరోగ్యం కోసం సాయం కోరుతున్న తల్లి

**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** గడచిన భోగి రోజున బట్లమగటూరు శివారు శ్రీరామపురం వద్ద బైకు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయపడి,చికిత్సపొందుతున్న మండలంలోని గరువు, సాంబయ్య చెరువు గట్టుకు చెందిన విద్యార్థి పొలమూరి విజయ దుర్గ కుమారుడు 15 సంవత్సరాల వయస్సు గల పవన్ గంగాధర్కు స్థానికంగా పలువురు దాతలు సాయం అందించారు.విద్యార్థి చికిత్సకు ఇప్పటికే 7లక్షల రూపాయల మేరకు ఖర్చు అయ్యిందని, పూర్తిగా కోలుకోవడానికి ఇంకా 10 లక్షలు అవసరం అవుతుందని విద్యార్థి తల్లి ఆవేదనతో తెలిపారు. దాతలు ముందుకు వచ్చి,ఆర్థికంగా సాయం అందించ మంటూ ఆమె కోరారు.నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి పవన్ గంగాధర్ వైద్యంలో రోజు వారీ చికిత్స కోసం స్థానిక ఆంధ్రా అసోసియేషన్ (యుకె) జూనియర్ కాలేజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిపి 27,100 వేల రూపాయలు,విజయ ఇంగ్లీష్ స్కూల్ ప్రతినిధి తేతలి సంజీవ రెడ్డివిద్యార్థులు,ఉపాధ్యాయులు నుండి సేకరించిన విరాళం 60 వేల రూపాయలు,యు కె కాలేజ్ ట్రెజరర్, గరువు గ్రామ టి.డి.పి అధ్యక్షులు సత్తి సత్యానంద రెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సాయంగా పవన్ గంగాధర్ తల్లి విజయ దుర్గకు అందజేశారు.సాయం అందించే దాతలు యూ కె కాలేజీ, విజయ ఇంగ్లీష్ స్కూల్ ప్రతినిధులుకు ఇవ్వాలని తల్లి విజ్ఞప్తిచేశారు.

# అంబటి రాంబాబుపై చాట్రాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటావని చనుబండ పీఏసీ ఎస్ చైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు తీవ్రంగా హెచ్చరించారు. శనివారం మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్య మంత్రి చంద్ర బాబుపై చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలకు నిరసన గా చనుబండ సెంటర్ లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంబటి డౌన్ డౌన్, అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చెయ్యాలనీ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, చంద్ర బాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలను చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబటి రాంబాబు చంద్ర బాబు పై చేసిన వ్యాఖ్యలను మోరంపూడి తీవ్రంగా ఖండించారు.ధర్నా అనంతరం చాట్రాయి పోలీస్ స్టేషన్ లో అంబటి రాంబాబు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వర రావు, జక్కంపూడి ప్రదీప్, ములగలపాటి శ్రీను, మోరంపూడి రమేష్, పరసా శ్రీను, నక్కా రాము, గుడిమళ్ళ బ్రహ్మయ్య, గవర వెంకటేశ్వర రావు, అబ్బుతరావు, బొంతు సతీష్, చేకు పరమేష్, మిద్దె చెన్నారావు, తెన్నేటి వేణు, బజ్జూరి మహేశ్వర రావు, బజ్జూరి గోపి, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఎలక్ట్రికల్ అసోసియేషన్ భవనము నందు జరిగింది, గౌరవాధ్యక్షులుగా పాత్రికేయులు తోట రాంబాబు,అధ్యక్షులుగా మిద్దె పాండురంగారావు,గిశీజాల శ్రీను, రంగరెడ్డి శ్రీనివాసరావు, కుసుమంచి సత్యనారాయణ, బొక్క గణపతి, గెద్ద శ్రీనివాసరావు, కార్యదర్శి గింజాల సత్య శ్రీను, కోశాధికారి బొల్లోజు చిన్న, వీరవల్లి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఉప్పులూరు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కుడుపూడి ఏడుకొండలు, మేక ప్రసాదు ,నరేంద్ర పురపు సత్యనారాయణ కుక్కల నరసింహులు తదితరులు పాల్గొన్నారు,

# అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**లింగపాలెం మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం మఠం [illegible] గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పార్టీ అధ్యక్షులు తుంపాటి కిషోర్ ఆధ్వర్యంలో అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రధాన రహదారిపై, అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనంచేసి నిరసన తెలిపారు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని నోటికి వచ్చినట్లు మాట్లాడడం హేయమని,తక్షణమే అంబటి రాంబాబు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు తాళం సోంబాబు,బీజేపీ నాయకులు రాయంకుల చక్రధర్రావు,మండల ప్రధాన కార్యదర్శి గజ్జవెంకటేశ్వరరావు గ్రామపర్టీ ప్రధాన కార్యదర్శి కట్ట సతీష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పొదిల వెంకటేష్,సొసైటీ డైరెక్టర్ నందేటి మురళీ మోహన్, నీటి సంగం అధ్యక్షులు బేతిన రవి కిషోర్, కడియాల శ్రీనివాసరావు,ఎస్,సి సెల్ ఉపాధ్యక్షులు పొదిల శౌరి,మాజీ గ్రామపర్టీ అధ్యక్షులు జాస్తి శ్రీనివాసరావు,ఉయ్యూరి అంథోని, డి.సుబ్బారావు కనకవల్లి శ్రీనివాసరావు, పామర్తి వెంకన్న తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం

– రాజధాని అమరావతి అభివృద్ధికి కేటాయింపులు సంతోషం
– కోకో, జీడిపప్పు,కొబ్బరి సాగుకు ప్రోత్సాహం
: ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు/ఢిల్లీ ,మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ అత్యుత్తమంగా ఉందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో బడ్జెట్ 2026– 27 ప్రవేశపెట్టిన అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ, మౌలిక సదుపాయాలు, గ్రామీణ అభివృద్ధి, విద్యారంగాలకు సంబంధించి స్పష్టమైన నిధుల కేటాయింపులు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి సంబంధించి పలు కీలక ప్రకటనలను చేసిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా, ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.1,128.91 కోట్ల కేటాయింపు,అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా రూ.432.09 కోట్లు, ఏపీలోని పట్టణ ప్రాంతాల కోసం రూ.800 కోట్లు, ఏపీ గ్రామీణ రోడ్ల ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు, రహదారులు, వంతెనల పునర్నిర్మాణ పనుల నిమిత్తం రూ.350 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహకంగారూ.155.32 కోట్లు కేటాయించటం పట్ల ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు.

## చెస్ పోటీల్లో చైతన్య స్కూల్ విద్యార్థి సంజయ్ ప్రతిభ



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** చింతలపూడిలోని భాష్యం హైస్కూల్‌లో నిర్వహించిన చెస్ కాంపిటీషన్‌లో లింగపాలెం మండల కేంద్రంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి సత్తా చాటాడు. చెస్ కాంపిటీషన్ అండర్ 11 కేటగిరీలో లింగపాలెం చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 5 వతరగతి చదువుతున్న బి.సంజయ్ మొదటి స్థానం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్. శ్రీనివాసరావు,ప్రిన్సిపల్ సిహెచ్. విజయలక్ష్మి మాట్లాడుతూ, సంజయ్ చదువుతో పాటు క్రీడల్లో కూడా ఇంతటి ప్రతిభ కనబరచడం గర్వకారణమని కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం సంజయ్‌ను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బివిఆర్‌ను అభినందించిన నాయకులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఏలూరు పార్లమెంటు రాష్ట్ర వైసీపీ కార్యదర్శిగా నియమితులైన వైసీపీ సీనియర్ నాయకులు బి.వి.ఆర్ చౌదరిని ఆదివారం వైసిపి నాయకులు పలువురు కలిసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. జంగారెడ్డిగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు(అంజి),ఆరో వార్డు కౌన్సిలర్, పట్టణ యూత్ అధ్యక్షులు నేకూరి కిషోర్, ఏడవ వార్డు కౌన్సిలర్ దిరిసిపాము ధనలక్ష్మి, రాజేష్, ముప్పిడి ఏలియా, కబీర్, అహ్మద్, దస్తగిరి, భాషా, మీరా, జగద, మర్రి నాగరాజు, అనుములంక శ్రీను, కలపాల వెంకటేష్, దిరిసిపాము సోమరాజు, తానిగడప దయ తదితరులు రాష్ట్ర కార్యదర్శి బి వి ఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్లో పోలవరానికి మొండి చెయ్యి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితులకు మొండిచేయి చూపిందని సిపిఎం జిల్లాకమిటీ విమర్శించింది. ఈమేరకు ఎ.రవి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారుప్రాజెక్టును 2027 లోనే పూర్తి చేసేస్తామని కూటమి ప్రభుత్వం ప్రగల్బాలు పలుకుతుంటే జాతీయప్రాజెక్టు పోలవరానికి కేంద్రం గతంకంటే తక్కువ నిధులు కేవలం 3 వేల కోట్ల కేటాయించిందన్నారు. ఈనిధులతో ప్రాజెక్టు నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. మరో ప్రక్క నిర్వాసితులకు మొదటిదశలో వారికి పునరావాసం కేవలం 20శాతం మాత్రమే పూర్తయిందని ప్రభుత్వమే లెక్కలు చెప్తుంది ఈబడ్జెట్లో నిర్వాసితులకు పునరావాసం కోసం ఎటువంటి స్పష్టమైన కేటాయింపులు చేయలేదు. అంటే ఈసారి కూడా నిర్వాసితులకు ఏరని అన్యాయం చేసిందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ' సూర్య పత్రిక ' నిరంతర కృషి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య పత్రిక నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బర్రింకలపాడులోని క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం సూర్య క్యాలెండర్‌ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో సూర్య పత్రిక ముందుంటుంది అన్నారు. సూర్య పత్రిక ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని తెలియజేశారు. ఏదైనా సమస్య తన దృష్టికి వస్తే దాని పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# నేడు జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పిజిఆర్ఎస్

– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఈ నెల 2వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను వీవవనిశీయిఖఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి అర్జీల నమోదు,నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసు కోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## జనసేనలో చేరిన 100 మంది కడియద్ద వైసిపి కార్యకర్తలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ఆదివారం పంచాయతీ మాజీ అధ్యక్షులు పరిమి వెంకటేశ్వరరావు (బోపయ్య) మిత్రబృందం100 మంది కార్యకర్తలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విడిచి జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి పార్టీలైన జనసేన టిడిపి బిజెపి పార్టీలు బలంగా ఉండాలని కలిసికట్టుగా పనిచేసే గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం అయితే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీల ద్వారా గ్రామాభివృద్ధికి అవకాశాలు ఉంటాయని అన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న పార్టీ కార్యకర్తలకు తాను అన్నగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని, ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళుతుందన్నారు. వైసీపీ నాయకులు అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని కూటమి కార్యకర్తలు వీరికి దీటుగా సమాధానం ఇవ్వాలని అన్నారు. అడపా ప్రసాద్, నేకూరి కిరణ్,పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, దుర్గారావు, గట్టెం రాంబాబు, గట్టిం జన్నయ్య, గట్టిం అయ్యప్ప, గట్టిం సత్యనారాయణ, గట్టిం సాగర్, పొట్టి గర్ల తేజ, నవీన్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ సహకారంతో ప్రతి గ్రామం అభివృద్ధి



: ఎమ్మెల్యే బొలిశెట్టి

**పెంటపాడు, మేజర్ న్యూస్;** నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో నిర్మించిన బీటీ రోడ్డు ,సిసి రోడ్డు ను ఆదివారం ఆయన ప్రారంభించారు. దర్శిపరు గ్రామం నుంచి జువ్వలపాలెం, ఐదు గుళ్ళ సెంటర్ వరకు 54 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 లో తాను ఓటమి చెందినప్పటికీ దర్శిపర్రు గ్రామ ప్రజలు ఆదరించారని,వారిరుణం తీసుకుంటానని అన్నారు. పెంటపాడు మండలంలో చాలా రోడ్లు మరమ్మతులు చేయవలసి ఉందని,ఈ ఏడాది గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలియజేశారు. గతంలో తన పాదయాత్ర చేసిన సమయంలో అనేక సమస్యలు గుర్తించానని వాటన్నిటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శిపర్రు గ్రామ సర్పంచ్ కోలా శేషవేణి, మార్కండేయులు, పాలూరి భూపాల్, కిలపర్తి వెంకటరావు, పుల్లా బాబీ, కోడె కాళి,పాలూరి వెంకటేశ్వరరావు, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, దంగేటి నాగు, మట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా కోనా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం






## – రూ.15లక్షలతో సేవా కార్యక్రమాలు చేసిన కోనా కుటుంబ సభ్యులు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్;** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ కోనా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారం మహోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 4వేల మంది ఆర్య వైశ్య ప్రముఖులు నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీరాజ్యసభసభ్యులు టీజీ వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసగుప్త, మహారాష్ట్రకు చెందిన ఐవిఎఫ్ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు రమేష్ అగ్రవాల్ మాజీ శాసనసభ్యులు,చలనచిత్రం నిర్మాత అంబికా కృష్ణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ హాజరయ్యారు. ముందుగా సుమారు వాసవి మాత దేవాలయంలో పూజలు చేసిన అతిధులు 100 కారుల ర్యాలీతో వాసవి మాత ఆలయం నుండి ప్రమాణ స్వీకార వేదిక కమ్మ కళ్యాణ మండపానికి బాణాసంచా నడుమ,ప్రత్యేక పాటలతో పూలవర్షం కురుస్తూ ఉండగా కళ్యాణ మండపానికి హాజరయ్యారు.ఉప్పల శ్రీనివాస గుప్తా పర్యవేక్షణలో డాక్టర్ కోనా శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మహిళా విభాగం,యువజన భాగం, సేవా కార్యక్రమాలకు సంబంధించిన వివిధ కమిటీలు, రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు ప్రమాణ స్వీకారాలు చేశారు. ముఖ్యఅతిథి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు,కొణిజేటి రోశయ్య వంటి మహనీయులు రాష్ట్రం కోసం అశు లు బాసితే వారిని సామాజిక వర్గాలకు అంటకట్టడం మంచిది కాదని హితవు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులకే ఎవరైనా అర్హులై సేవా కార్యక్రమాలు అందకపోతే వారికి ఐవీఎఫ్ ద్వారా తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.కోనా శ్రీనివాసరావు రానున్న మూడు సంవత్సరాల కాలంలో కోటి రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని సింహం ఎక్కడున్నా సరే సింహం గానే బతుకుతుంది. పదవి, అధికారం లేకపోయినా అదే స్థితిలోపనిచేసే వ్యక్తి కోనా శ్రీనివాస అని కొనియాడారు. తెలంగాణ ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ సేవ చేయాలనే దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరూ తన జీవిత సంపాదనలో ఎంతో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగించాలని కులమతాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు.అంబికా కృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమానికి మారుపేరు కోనా శ్రీనివాస్ అని తెలియజేశారు.ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేదల కోసం ఆర్యవైశ్యుల కోసం అనేక సేవా కార్యక్రమాలు అందిస్తుందని, పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు తగిన ఏర్పాటు చేస్తుందని, పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గా మార్చి మండల కేంద్రంగా ఘనత చంద్రబాబుకు దక్కుతుందని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్యవైశ్యుల అభివృద్ధికి దోహదపడే అంశాలతో ముందుకు సాగుతామని తెలియజేశారు.

– కోన శ్రీనివాస్ అనే నేను –ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డాక్టర్ కోన శ్రీనివాస్ భావోద్వేగంగా మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఐవిఎఫ్ సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమం తన బాధ్యతగా భావిస్తూ, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అన్ని జిల్లాల్లో మాత్మ గాంధీ, పొట్టి శ్రీరాములు మాజీ సీఎం రోశయ్య 300 విగ్రహాలు ఆయన సొంత ఖర్చుతో ఇస్తానని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు సేవ చేయడం జీవితంలో లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని చెప్పిన డాక్టర్ కోన, సమాజ సేవే నిజమైన పండుగ అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 20 ల్యాప్‌టాప్‌లు, పేద మహిళలకు 30 కుట్టు మిషన్లు, 100 గ్రైండర్లు అందజేయడంతో పాటు ఉచిత వైద్య సేవలు, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తు లోనూ కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

– ప్రత్యక్ష రాజకీయాలకు రాను –సేవ చేయాలనే దృక్పథం ఉంది. అందుకు రాజకీయాల్లో ఉండవలసిన అవసరం ఆవశ్యకత లేదని, కోవిడ్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని లక్షలాది మందికి కోవిడ్ మందు తయారు చేయించి తెప్పించి ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారం ఉంటే అది మరి కొంత సహాయంగా ఉంటుంది గానీ అధికారం కోసం రాజకీయాల్లోకి రానని నామినేటెడ్‌గా ఏ రాజ్యసభకు ఇచ్చిన తను వెళ్లడానికి సుముఖంగా ఉన్నానని తన మనోభావాన్ని తెలియజేశారు.

# ఘనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు ప్రమాణ స్వీకరణోత్సవం




**ఉండి, మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఉండి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ జుత్తుగ నాగరాజు ఆదివారం ఉండి కోట్ల ఫంక్షన్ హాల్ లో వైభవంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం,గోపి, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తదితర కార్పొరేషన్లకు చెందిన చైర్మన్లు పాల్గొన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి చైర్మన్ జుత్తుగ నాగరాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా జుత్తుగ నాగరాజును సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియమించడం హర్షించదగ్గ విషయమని నాగరాజు గ్రంథాలయ సంస్థను మరింత అభివృద్ధి చేస్తాడని వారన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని డిజిటలైజేషన్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు.నాగరాజు ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యున్నతికి ఎంతో కష్టపడి పనిచేస్తారని గత ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు గెలుపులో కీలక పాత్ర పోషించారని నాగరాజు కష్టానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్గా ప్రభుత్వం నియమించడం ఆనందించదగ్గ విషయమని వారు అన్నారు.

అనంతరం చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన జుత్తుగ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను సక్రంగా నిర్వహిస్తానని గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.

నా ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన కూటమి నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం నాయకులు చైర్మన్ నాగరాజుకు శాలువాలు కప్పి పూల బొకేలు అందించి ఘనంగా సత్కరించారు.

# నేడు ఏలూరు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ రద్దు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** 2వ తేదీ సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.గంగానమ్మ జాతర ముగింపులో అమ్మవారిని సాగనంపే కార్యక్రమం సందర్భంగా ఏలూరులో నగరంలో ట్రాఫిక్ రద్దీ ,వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ ఆంక్షలు,ట్రాఫిక్ మళ్లింపులు,తదితర కారణాల దృష్ట్యా ఈనెల ప్రజలు గమనించాల్సిందిగా ఆయన కోరారు.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఈ బడ్జెట్ బలమైన పునాది

**– బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి**



**ఏలూరుమేజర్ న్యూస్ :** భారతదేశ భవిష్యత్తును మార్చబోయే ఒక చారిత్రాత్మక బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతా రామాంజనేయ చౌదరి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలబెట్టే 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఈ బడ్జెట్ సరైన దిక్సూచిలా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.కేంద్ర బడ్జెట్ పైన ఒక పత్రికా ప్రకటన ద్వారా గారపాటి చౌదరి తన అభిప్రాయాన్ని తెలిపారు. కేంద్ర బడ్జెట్ పూర్తిగా సామాన్యుల పక్షపాతి అని, సమాజంలోని అన్ని వర్గాల ఆశలను ప్రతిబింబించేలా ఉందని సీతారామాంజనేయ చౌదరి పేర్కొన్నారు. ముఖ్యంగా దేశ వెన్నెముకైన రైతులకు భరోసా కల్పిస్తూనే, యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, పరిశ్రమల వృద్ధికి ప్రోత్సాహకాలు అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేలా కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేసిందని చౌదరి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ ఒక వరమని చౌదరి విశ్లేషించారు. విభజన సమస్యల పరిష్కారంతో పాటు అమరావతి, పోలవరం నిర్మాణానికి అవసరమైన ప్రత్యేక నిధుల కేటాయింపులు, మౌలిక వసతుల కల్పనపై కేంద్ర ప్రభుత్వం చూపిన ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమన్నారు.

# ప్రత్యేక అలంకరణ లో ఎల్ ఎల్ బి చర్ల కనకదుర్గమ్మ



**నరసాపురంరూరల్, మేజర్ న్యూస్:** మండలం లోని ఎల్.బి.చర్ల గ్రామంలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారి 3వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. గ్రామం నుండే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తి సంకీర్తనలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు,యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.